# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

**TELUGU**

1969 TO 2029 REACHING NATIONS ECHO OF HIS CALL SINCE 1950

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

**Vol. XXXI** YEAR OF OUR LORD JESUS CHRIST, 2026 FEBRUARY **No. 03**


## THE HOLY BIBLE

Please memorize this portion

కీర్తనలు 34:15-22

15. యెహోవా దృష్టి నీతిమంతులమీద నున్నది ఆయన చెవులు వారి మొరలకు ఒగ్గియున్నవి.

16. దుష్క్రియలు చేయువారి జ్ఞాపకమును భూమిమీద నుండి కొట్టివేయుటకై యెహోవా సన్నిధి వారికి విరోధముగా నున్నది.

17. నీతిమంతులు మొఱ్ఱపెట్టగా యెహోవా ఆలకించును వారి శ్రమలన్నిటిలోనుండి వారిని విడిపించును.

18. విరిగిన హృదయముగలవారికి యెహోవా ఆసన్నుడు నలిగిన మనస్సుగలవారిని ఆయన రక్షించును.

19. నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు వాటి అన్నిటిలోనుండి యెహోవా వానిని విడిపించును.

20. ఆయన వాని యెముకలన్నిటిని కాపాడును వాటిలో ఒక్కటియైనను విరిగిపోదు

21. చెడుతనము భక్తిహీనులను సంహరించును నీతిమంతుని ద్వేషించువారు అపరాధులుగా ఎంచబడుదురు

22. యెహోవా తన సేవకుల ప్రాణమును విమోచించును. ఆయన శరణుజొచ్చినవారిలో ఎవరును అపరాధులుగా ఎంచబడరు.

## మీరు పూర్తిగా మిమ్మును మీరు అప్పగించుకోవడము సమృద్ధియైన ఆశీర్వాదములకు నడిపించును!

## YOUR COMPLETE SURRENDER WILL LEAD TO ABUNDANT BLESSINGS!

సహోదరి. ఏంజెల్





మన ప్రభువైన యేసుక్రీస్తు అమూల్యమైన నామములో మీకు శుభములు.

మీరు ఆశీర్వాదకరమైన జనవరి మాసమును మరియు సంవత్సరమునకు బలమైన ప్రారంభమును కలిగియున్నట్లుగా నేను విశ్వసించుచు ప్రార్థించుచున్నాను. అనేకులకు, జనవరి మాసము అనేక విధములుగా సవాళ్లతో కూడుకొన్న మాసము. 2026వ సంవత్సరములో మీరు ముందుకు ప్రయాణము చేయుచుండగా సమాధానము, కృప మరియు దేవుని బలము మిమ్ములను నిరంతరము సంరక్షించునుగాక.



మంచి ప్రారంభము అనేది చాలా ప్రాముఖ్యము, అయితే అంతకంటే ప్రాముఖ్యమైనదేమనగా ఏ విధముగా మనము ముగించుచున్నాము అనునది. ప్రభువు క్రీస్తుయేసునందు ఈ సంవత్సరమును ఫలభరితమైన మరియు విజయవంతమైనదిగా చేయాలని నేను ప్రార్థించుచున్నాను, మరియు 2026 ప్రారంభము కన్నా ముగింపు ఇంకా ఎక్కువ మహిమగలదిగా మరియు ఆశీర్వాదకరమైనదిగా ముగించబడును.

తరువాయి భాగము 3వ పేజిలో




## ప్రతిధ్వనించు పిలుపు

## క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

ప్రతిరోజు 2 నిమిషముల వర్తమానము

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత ఇంగ్లీషు, హింది, తమిళము మరియు తెలుగునందు

మరియు

తమిళము మరియు ఇంగ్లీషు వర్తమానము మరియు ప్రార్థన

ఆదివారము ఉదయము 8:30 నిమిషములకు మరియు సాయంకాలము 6 గంటలకు

★ దయచేసి సబ్‌స్క్రైబ్ చేయండి మరియు షేర్ చేయండి ★

# ECHO OF HIS CALL - (Marching towards 60th year)

## from your dearly beloved brother...





**యెహోవా నిన్ను తలగా నియమించునుగాని తోకగా నియమింపడు.**

- ద్వితీయోప... 28:13

ప్రభువునందు ప్రియులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క అమూల్యమైన నామములో మీకు శుభములు! ప్రభువు కృపచేత గతనెల మన పరిచర్యలన్నిటిని ఆశీర్వదించాడు. మనము ఈ నెలలో ప్రవేశించబోవుచుండగా, మేము అనేక బయటి ప్రదేశములకు వెళ్లి మరియు స్థానిక పరిచర్యలను నెరవేర్చవలసిన వారమైయున్నాము.

### మా మిషన్ విధానము

అది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబడ్డులమైయున్నాము. ఇది అవసరమైన గడియయిదియై ఉన్నది.



సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలయందు క్రిస్టమస్ కార్యక్రమము.

డాక్టర్. పి. ఇ. ఆర్. ప్రేమ్‌చంద్, మా సెక్రటరీ, సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలయందు నిర్వహించిన క్రిస్టమస్ కార్యక్రమములో దేవుని వాక్యమును పంచుకున్నారు. అదనముగా, మా సంఘ విశ్వాసులు మరియు మా నెహెమ్యా బైబిల్ కళాశాలల విద్యార్థులచేత డిసెంబర్ మాసములో అనేక బహిరంగ ప్రదేశములలో పలువిధములైన పరిచర్యలను కొనసాగించారు.

గత సంవత్సరము, మా యూట్యూబ్ పరిచర్యలో ప్రసిద్ధిగాంచిన అభివృద్ధికి మేము పాత్రులమయ్యాము. ప్రపంచమంతట ఉన్న అనేకులు ఈ వర్తమానముల ద్వారా ఆశీర్వదించబడ్డారు.



యూట్యూబ్ పరిచర్య టీమ్

ఈ పరిచర్యలో నమ్మకముగా పాలుపంపులు పొందుచున్న మా సిబ్బందికొరకు మీ ప్రార్థనలలో జ్ఞాపకము చేసుకొనవలసినదిగా కోరుకొనుచున్నాము.


HON. EDITOR-IN-CHIEF
Rev. Dr. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.



EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858, 95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org
YOUTUBE CHANNEL
Echo of His Call


Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ▢ BIBLECOR - Postal Courses (3 languages) ▢ YouTube Ministry ▢ Online Courses ▢ Theological Correspondence Courses (2 languages) ▢ Church Planting ▢ Nehemiah Bible Colleges ▢ Gospel Printing Press ▢ Great Commission Partners ▢ St. Paul's Matriculation School ▢ Crusades ▢ Community Development

మా సంఘములో అదనముగా హిందీ పరిచర్యను కూడ ప్రారంభము చేశాము, దీనిని మేము హిందీ మాట్లాడు వలస కార్మికుల కొరకు ప్రత్యేకముగా ఏర్పాటుచేశాము. హిందీ ప్రార్థన మీటింగ్సు ప్రతి బుధవారము రాత్రి 7 గంటలకు నిర్వహించబడుచున్నాయి. మేము ఈ అర్థవంతమైన మరియు అత్యంత అవసరమైన పరిచర్యకొరకు మీ ప్రార్థనలకు కోరుకొనుచున్నాము.

మీ ప్రార్థనలలో మా పరిచర్యలను మరియు కార్యాలయ సిబ్బందిని జ్ఞాపకము చేసుకొనుము, అనేక కష్టములు మరియు సవాళ్లు ఉన్నప్పటికీ వారు నిరంతరము శ్రద్ధతో సేవించుచున్నారు.

మా పరిచర్యలన్నియు మీ అమూల్యమైన ప్రార్థనలు మరియు ఆర్థిక సహకారము ద్వారా ముందుకు కొనసాగుచున్నవి.

దేవుని కృప మీ అందరితో ఉండును గాక. ఆమేన్!

క్రీస్తుయేసునందు, మీ సేవకుడు,

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్,**

E.mail : sam@echoofhiscall.org

1వ పేజి తరువాయి భాగము

## చక్కగా ప్రారంభము చేసిన రాజు అయితే చక్కగా ముగించలేదు!

ఈ సత్యము నాకు రాజైన అమజ్యాను జ్ఞాపకము చేస్తుంది, తన ప్రయాణమును బలముగా ప్రారంభము చేశాడు, అయినప్పటికీ అతని ముగింపు బాధాకరమైనది. లేఖనము చాలా స్పష్టముగా కారణమును బయలుపరుస్తుంది:

అతడు యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించెను గాని పూర్ణహృదయముతో ఆయనను అనుసరింపలేదు. 2 దినవృత్తాంతములు 25:2.

## అమజ్యా ఎవరు?

- అమజ్యా రాజైన యోవాషు కుమారుడు, ఇతను ఏడు సంవత్సరములకే రాజుగా అయ్యాడు.
- ఇతడు యూదా రాజులలో తొమ్మిదవవాడు.
- అతని కథ 2వ రాజులు 14వ అధ్యాయము మరియు 2వ దినవృత్తాంతములు 25వ అధ్యాయమునందు వ్రాయబడినది.



యూదా రాజులలో తొమ్మిదవవాడు

బైబిల్ మనకు ఒక ప్రాముఖ్యమైన విషయమును తెలియజేస్తుంది- అయినప్పటికీ లోతుగా సంబంధించినది:

అతడు యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించెను గాని పూర్ణహృదయముతో ఆయనను అనుసరింపలేదు.

- పూర్ణహృదయముతో ఆయనను అనుసరించకుండ దేవుని సేవించుట అనగా నేమి?
- యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించి, పూర్ణహృదయముతో ఆయనను అనుసరించకుండ ఉండుటకు సాధ్యమవుతుందా?
- మన హృదయములు రెండుగా విభజించబడి బాహ్యపరముగా దేవుని మనము సేవించగలమా?

అమజ్యా లేఖనములలో అత్యంత బాధకరమైన రాజులలో ఒకడు- అతడు చెడ్డవాడైనందుకు కాదు, అయితే అతడు దాదాపు మంచివాడు, అసంపూర్ణముగా విధేయత చూపినవాడు, మరియు అర్ధ హృదయుడు.

- అతడు విధేయత చూపించాడు
- అతడు యథార్థమైనది చేశాడు
- అతడు దేవుని ఆజ్ఞలను అనుసరించాడు.

అయినప్పటికీ అతని హృదయము సంపూర్ణముగా సమర్పించబడలేదు.

ఇది కేవలము అమజ్యా యొక్క కథ మాత్రమే కాదు- ఇది అనేక విశ్వాసుల యొక్క కథ నేటి దినములలో. మనము దేవుని ప్రేమించుదుము. మనము ఆయనను అనుసరిస్తాము. అయినప్పటికీ మన జీవితములలో కొన్ని విషయములయందు మనము కొన్ని పరిమితులను ఉంచుకొనియున్నాము.

మనము:

- సంఘముగా కూడుకొనవచ్చును
- నమ్మకముగా సేవించుచు ఉండవచ్చును
- అనేకులకు ఇవ్వవచ్చును
- అక్కరగలవారికి సహాయము చేయవచ్చును
- అనేక విషయములలో విధేయత చూపించవచ్చును

అయితే మిగిలే ప్రాముఖ్య ప్రశ్న ఏమనగా.

దేవుని యెదుట మన హృదయము ఎక్కడ?

నా తండ్రిగారు నిరంతరము ఈ విధముగా చెప్పారు, అసంపూర్ణ విధేయత అనేది పూర్తిగా విధేయతనే.

2026వ సంవత్సరమును మనము చక్కగా ముగించాలి.

అంటే ఈ సంవత్సర ప్రారంభములోనే ఒక ప్రశ్నను మనము అడుగాలి.




## అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయుటానికి సహాయపడుతుంది!

మా చిరునామా :

ప్రతిధ్వనించు పిలుపు

10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, పేపాక్, చెన్నై- 600 005, ఇండియా

సెల్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org

పూర్ణహృదయముతో యథార్థమైనది నేను చేయుచున్నానా లేదా?

## అమజ్యా జీవితమునుండి పాఠములు!

నేను యూదా మరియు ఇశ్రాయేలీయుల రాజుల జీవితములను ధ్యానించుటకు నేను ప్రేమించుచున్నను. వారి కథలు తరచుగా శక్తివంతమైన







అమజ్యా చక్కగా ప్రారంభము చేశాడు అయితే చక్కగా ముగించలేదు.

పాఠములు మరియు అవి మన జీవితములకు అర్థము పడతాయి. అమజ్యా చక్కగా ప్రారంభము చేశాడు, అయితే చక్కగా ముగించలేక విఫలత చెందాడు- మరియు అది తీవ్రమైన ఫలితాలకు దారితీసినది.

## 1. సమర్పణ!

### అమజ్యా చక్కగా ప్రారంభము చేశాడు!

### 2 దినవృత్తాంతములు 25:1-10

ఇతడు తన పితరుడైన దావీదు చేసినట్టు చేయక పోయినను, యెహోవా దృష్టికి నీతిగలవాడై తన తండ్రియైన యోవాషు చేసిన ప్రకారము చేసెను - 2 రాజులు 14:3.



అమజ్యా దావీదు చేసినట్టు చేయలేదు, ప్రతి విషయములో తన తండ్రియైన యోవాషు చేసిన ప్రకారము చేసెను.

అమజ్యా బలమైన ప్రారంభమును కలిగియుండెను మరియు అనేక విషయములలో విధేయతను కనబరచాడు.

### (A) దేవుని వాక్యమునకు మరియు న్యాయమునకు విధేయత!

అమజ్యా సింహాసనమునకు వచ్చినప్పుడు, తన తండ్రిని చంపినవారిమీద న్యాయమును జరిగించాడు. ఏది ఏమైనా, అతడు వారి పిల్లలను చంపలేదు, దేవుని ధర్మశాస్త్రమునకు విధేయత చూపించాడు:

తండ్రుల దోషమునుబట్టి కుమారులకు మరణశిక్ష విధింపకూడదు ద్వితియోపదేశ....24:16.

దీనికి ధైర్యము అవసరము. అతను ప్రతీకారము తీర్చుకుంటారని భయపడి ఉండవచ్చు అయితే అతడు విధేయతను ఎన్నుకున్నాడు. (2 రాజులు 14:6) అతల్యా రాణివలె కాక (2 రాజులు 11:1), అనగా పావుర్ణ్యము కలిగిన వారసులందరిని ఆమె చంపినట్టు చేయక, అమజ్యా దేవుని ధర్మశాస్త్రమును ఘనపరచాడు.

అతడు చక్కగా ప్రారంభము చేశాడు.

### (B) విధేయత వ్యక్తిగతముగా నష్టము పొందినప్పటికి!

అమజ్యా ఇశ్రాయేలు నుండి ఒక లక్షమంది సైనికులను అద్దెకు తీసుకున్నాడు, ఖరీదైన ఖర్చు. వాటిని ఉపయోగించవద్దని ప్రవక్త చెప్పినప్పుడు, అమజ్యా ఒక విస్మయకరమైన ప్రశ్నను అడిగాడు:



అయితే నేనిచ్చిన రెండు వందల మణుగుల వెండికి ఏమి చేసెదను?

...అయితే నేనిచ్చిన రెండు వందల మణుగుల వెండికి ఏమి చేసెదమని అడిగెను.... 2 దినవృత్తాంతములు 25:9.

ప్రవక్త ఈ విధముగా బదులిచ్చాడు:

దీనికంటె మరి అధికముగా యెహోవా నీకు ఇయ్యగలడు. (2 దినవృత్తా.... 25:9).

విధేయతవల్ల అతడు చాలా మూల్యం చెల్లించవలసినప్పటికి, అమజ్యా విన్నాడు. అతడు సైనికులను ఇంటికి పంపించాడు మరియు దేవుని-యందు విశ్వాసముంచాడు.

విధేయత ఎల్లప్పుడు మూల్యం చెల్లించవలసి ఉంటుంది- అయితే అవిధేయత మరింతగా మూల్యం చెల్లించవలసియుంటుంది.

ఈ విషయములో, అమజ్యా భక్తిగల రాజుగా ఉండుటకు కనిపించాడు, మరియు దేవుడు అతనిని ఘనపరచాడు.

తరువాయి భాగము 6వ పేజిలో

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను నెరవేర్చుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## ఫిబ్రవరి 19 2026 నుండి 2026 మార్చి 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

ఫిబ్రవరి 19. మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్ నందు అతుకులు లేని ప్రసారము చేయుటకొరకు మాకు సహాయము చేయుచున్న ఆశ్చర్యకరమైన మీడియా టీమ్‌ను బట్టి

ఫిబ్రవరి 20. మా భాగస్వాముల ప్రీతి మరియు ఆర్థిక సహకారముతో మమ్ములను ఆశీర్వదించినందుకు

ఫిబ్రవరి 21. మా 2026వ నెల క్యాలెండర్‌ను మరియు వార్షిక కార్డు ముద్రించి పంపించుటను పూర్తి చేయుటలో మాకు కృపను అనుగ్రహించినందుకు.

ఫిబ్రవరి 22. మా ప్రత్యేక క్రిస్మస్ మరియు నూతన సంవత్సర కార్యక్రమములను మా నెహెమ్యా బైబిల్ కళాశాలలు మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల వద్ద ఆశీర్వదించినందుకు.

ఫిబ్రవరి 23. మా సంఘ కార్యక్రమములన్నిటిలో యౌవనులు ఉత్సాహముతో పాలుపంపులు పొందుటకు ఆశీర్వదించినందుకు.

ఫిబ్రవరి 24. మా మీడియా పరిచర్య మరియు ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్ ద్వారా చేరలేనటువంటి అనేకులను అనగా వివిధ రకములైన భాషలు మాట్లాడేవారిని ఆశీర్వదించినందుకు.

ఫిబ్రవరి 25. మా ప్రార్థన భాగస్వాములు, సపోర్టింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబములపట్ల దేవుని కనికరమును బట్టి

ఫిబ్రవరి 26. ఎక్కువగా వ్యవస్థీకృత పద్ధతిలో పనిచేయుటకు మా సంఘ పరిచర్యను ఆశీర్వదించినందుకు.

ఫిబ్రవరి 27. సమస్తమైన కీడులనుండి మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును కాపాడుచున్నందుకు.

ఫిబ్రవరి 28. మా ప్రతిధ్వనించు పిలుపు సిబ్బంది మరియు వారి కుటుంబములను మంచి ఆరోగ్యము మరియు దైవిక కాపుదలతో ఆశీర్వదించినందుకు.

మార్చి 01. మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు అభివృద్ధి కొరకు.

మార్చి 02. ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలో మా ఆదివార కార్యక్రమములయందు దేవుని వాక్య శక్తి ప్రత్యక్షమవుచున్నందుకు.

మార్చి 03. మా ముద్రణాయంత్రములో 16 భాషలలో మా మాసపత్రికను ముద్రించి మరియు ప్రచురించుచు దానిని మిషన్ ఫీల్డులకు పంపించుటలో మమ్ములను బలపరచుచున్నందుకు.

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

మార్చి 04. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలయొక్క ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మరియు ఇతర సిబ్బందినంతటిని ఆశీర్వదించినందుకు.

మార్చి 05. ఎటువంటి మార్పు చేయకుండ క్రైస్తవ ప్రసంగీకులు దేవుని వాక్యమును లోపములేకుండ ప్రసంగము చేయునట్లు

మార్చి 06. 2026-2027వ అకాడమిక్ సంవత్సరమునకుగాను అర్హత కలిగిన విద్యార్థులు మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలలకు ప్రవేశము పొందునట్లు

మార్చి 07. 2026-2027వ అకాడమిక్ సంవత్సరమునకుగాను మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల కొరకు నూతన విద్యార్థుల ప్రవేశము కొరకు.

మార్చి 08. పిల్లలు మరియు దేశ యౌవనులు యేసుక్రీస్తును వారి స్వంత రక్షకునిగా అంగీకరించునట్లు

మార్చి 09. మా ఉప సంపాదకులు మరియు వారి కుటుంబసభ్యుల కొరకు

మార్చి 10. వృద్ధాశ్రమములలో వృద్ధులైనవారి సమాధానము మరియు ఆరోగ్యము కొరకు

మార్చి 11. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలయొక్క 10 తరగతి విద్యార్థులు వారి చివరి పరీక్షలలో చక్కని ఉత్తీర్ణత పొందునట్లు

మార్చి 12. చేరవలసిన అనేకులను మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్ చేరుటకు

మార్చి 13. మా నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థుల గ్రాడ్యుయేషన్ విజయవంతముగా పూర్తియగునట్లు

మార్చి 14. మా ప్రార్థన భాగస్వాములు, సపోర్టింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబములు అభివృద్ధి పొందుటకు దేవుడు కనికరము చూపునట్లు

మార్చి 15. యుద్ధము నుండి ప్రపంచ దేశాలు దైవ కాపుదలను పొందునట్లు

మార్చి 16. ప్రపంచమంతట ఉన్న మిషనరీ పనివారు దైవిక కాపుదలను పొందునట్లు

మార్చి 17. దేవుని ఆశీర్వాదములు అన్ని దేశములమీద మరియు వారి ఆర్థిక అభివృద్ధిమీద ఉండునట్లు

మార్చి 18. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులను సమస్త కీడులనుండి కాపాడునట్లు.

4వ పేజీ తరువాయి భాగము



అయినప్పటికీ లేఖనము మనలను హెచ్చరిస్తుంది:

అతడు యథార్థముగా ప్రవర్తించెను... అయితే పూర్ణహృదయముతో అనుసరించలేదు.

## (C) పూర్తిగా విధేయత చూపకుండ సమర్పించుకోవడము!

అమజ్యా చెడ్డవాడుకాదు లేక తిరుగుబాటుదారుడు కాదు.



షాలేము అనగా పూర్తిగా లొంగిపోవుట అని అర్థము

అతడు భక్తిపరుడైన తన తండ్రి యోవాషును అనుసరించాడు.

పూర్ణహృదయముతో దేవుని సేవించిన దావీదువలె కాక.

అతడు చక్కగా ప్రారంభము చేశాడు, అయితే దేవుడు మంచి ప్రారంభికులను చూడటము లేదు కాని మంచిగా ముగించువారిని చూస్తు ఉన్నాడు. అమజ్యా యథార్థముగా నడుచుకొన్నాడు అయితే పూర్ణహృదయముతో అనుసరించలేదు.

హీబ్రూ పదము షాలేము అనగా పూర్తిగా, విభజన లేకుండ, పూర్తిగా లొంగిపోవుట అని అర్థము.

అమజ్యా సమస్య ఏమనగా అసంపూర్ణ విధేయత. అతడు దేవుని బాహ్యపరముగా అనుసరించాడు అయితే తన హృదయములోని కొన్ని ప్రాంతాలను తాకకుండ చేశాడు.

ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా, ఇది సాధ్యము:

- దశమ భాగములు ఇచ్చుట
- నమ్మకముగా సేవించుట
- నీతిగా జీవించుట

అయినప్పటికీ ఇంకను గర్వము, క్షమించకపోవుట, దురాశ, ఆధారములేని పుకార్లు, దాచుకున్న పాపములు, లేక స్వీయ పాలన అను వెనుదలగనివాటిని హత్తుకొనియుండుట.

అంతరంగమున లొంగకుండ బాహ్యపరముగా విధేయత చూపితే అది ఆత్మసంబంధమైన శూన్యతకు నడిపిస్తుంది. ఒకరు లోతుగా వేరుపారి పైకి ఫలములు ఫలించవలసియుండాలి.



ఒకరు లోతుగా వేరుపారి పైకి ఫలములు ఫలించవలసియుండాలి.

## 2. రాజీపడుట!

### అతడు ఏదైతే అనుమతించాడో అదే అతనిని నాశనము చేసినది!

### 2 దినవృత్తాంతములు 25:11-16

అయితే అతడు ఉన్నత స్థలములను కొట్టివేయలేదు,... 2 రాజులు 14:4

అమజ్యా తాను కొట్టివేయవలసిన విషయములను ఉండనిచ్చాడు.

రాజీపడుట అనేది ఎల్లప్పుడు చిన్నగానే ప్రారంభమవుతుంది-అయితే వేటినైతే మనము ఈరోజు ఉంచుతామో అవే రేపటి దినమున మనమీద పెత్తనమును చెలాయిస్తాయి.

## (A) విజయము తరువాత గర్వము!



అమజ్యా వారి విగ్రహములను వెనక్కి తీసుకొనివచ్చి వాటిని ఆరాధించాడు.

తరువాయి భాగము 8వ పేజిలో

NEHEMIAH BIBLE COLLEGES,
Qualification : 10th Standard & above
Rush for admission! Chepauk & Santhoshapuram, Velachery Chennai.
1969 to 2029 ECHO OF HIS CALL SINCE 1969
Diploma in Theology & Bachelor of Theology
Medium : Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 56 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

1. ప్రార్థన కార్యక్రమము - 24 గంటలు
2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు, తమిళ్ మరియు హిందీ
3. ప్రతిధ్వనించు పిలుపు - మాస పత్రికలు
   ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హిందీ, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్)
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు మరియు తమిళము
6. శాఖ సంఘములు : సంతోషపురము, బాలాజీనగర్ మరియు వేలచెరి
7. సువార్త భాగస్వాములు (పాస్టర్ల వెల్‌ఫర్స్)
8. శిక్షణ కార్యక్రమములు
9. క్రూసేడులు
10. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట
11. సువార్త ముద్రణా యంత్రము - ప్రచురణలు
12. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల - గ్రామ అంతర్జ ఉన్నత పాఠశాల
13. సండేస్కూల్స్ (చేపక్) : ఆదివారము ఉదయము 10 : 30 గంటలకు
(వేలచెరి, బాలాజీనగర్ మరియు సంతోషపురము) : ఆదివారము మధ్యాహ్నము 3 : 00 గంటలకు
14. తెల్లవారుజామున కార్యక్రమము : ఆదివారము ఉదయము 5 : 30 గంటలకు
15. ప్రారంభ ప్రార్థన : ఆదివారము ఉదయము 8 గంటలకు
16. తమిళ్ కార్యక్రమము : ఆదివారము ఉదయము 8 : 30 గంటలకు
17. యౌవనుల మీటింగ్ : ఆదివారము ఉదయము 11 గంటలకు
18 సహవాస భోజనము : ఆదివారము మధ్యాహ్నము 1 గంటకు
19. తెలుగు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
20. హిందీ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 5 గంటలకు
21. తమిళ్ మరియు ఇంగ్లీషు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 6 గంటలకు
22. అభిప్రాయ సమయము : ఆదివారము రాత్రి 7 : 30 గంటలకు
23. స్త్రీల ప్రార్థన : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు
24. హిందీ ప్రార్థన : బుధవారము సాయంకాలము 7 గంటలకు
25. పురుషుల ప్రార్థన : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు
26. శిష్యత్వపు సమావేశము : శనివారము సాయంకాలము 6 గంటలకు
27. గృహ కూడికలు : మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం.
28. ప్రత్యేక ప్రభువు బల్ల : ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం.
29. పరిచారకుల పునఃసమీక్ష సమావేశము : మొదటి శనివారము సాయంకాలము 6:00 గంటలకు
30. తల్లిదండ్రుల ప్రార్థన : మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు
31. రాత్రి ప్రార్థన : రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు
32. ఉపవాస ప్రార్థన : మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు
33. ప్రభువు బల్ల : రెండవ ఆదివారపు కార్యక్రమములు
34. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన : ప్రతిరోజు రాత్రి 10 గంటలకు
35. ఉపోద్ఘాతముల ధ్యానము : ప్రతిరోజు ఉదయము 9 గంటలకు
36. కార్యాలయము : ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే బైబిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వారా పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాథ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| **Account Name** | : | **ECHO OF HIS CALL EDUCATIONAL TRUST** |
| **Account Number** | : | **1023 2923 805** |
| **Bank Name** | : | **STATE BANK OF INDIA** |
| **Branch** | : | **TRIPLICANE, CHENNAI - 600 005** |
| **IFSC Code** | : | **SBIN 0000249** |
| **SWIFT Code** | : | **SBI NIN BB 455** |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## నా దీనస్థితిని పరిగణించిన ప్రభువు

మనము దీనదశలో ఉన్నప్పుడు ఆయన మనలను జ్ఞాపకము చేసికొనెను, ఆయన కృప నిరంతరముండును. కీర్తనలు 136:23.

నా పరిచర్య తొలి దినములలో, విదేశములో కొన్ని దినములు స్నేహితుల-లోని ఒక స్నేహితుని కుటుంబములో ఉన్నాను. వారు నాకు కావలసిన ప్రాథమిక అవసరములు అన్ని తీర్చి అక్కడ నేను క్షేమముగా ఉండునట్లు చేశారు.

ఒక సాయంకాలము, నాకు ఆతిథ్యము ఇచ్చుచున్న నా స్నేహితుడు నా దరిలోనికి వచ్చి ఈ విధముగా చెప్పాడు, నీవు ఒక ప్రత్యేకమైన అక్కఱకొరకు దేవునికి ప్రార్థిస్తున్నట్లుగా నేను భావించుచున్నాను. దాని గురించి నేను ఎరుగగలనా?

నీవు దాని గురించి నాకు వివరించగలవా? నేను ఈ విధముగా ఉత్తరమిచ్చాను, ఇతర ముద్రణాయంత్రములలో మేము మా మాసపత్రికను ముద్రించుచున్నాము.

మేము దానిని సమయమునకు ప్రచురించుటకు చాలా కష్టముగా కనుగొనుచున్న కారణమున, నేను గొప్ప భారముతో ఒక ఆఫ్‌సెట్ ముద్రణాయంత్రము కొరకు ప్రార్థించుచున్నాను. నేను కూడ దాని కొరకు ప్రార్థిస్తానని అతడు చెప్పాడు.

మరుసటి దినమున, నేను పరిచర్యకొరకు ఇంటిని విడిచిపెట్టుచున్న సమయమున, నా స్నేహితుడు మరియు అతని భార్య నన్ను సమీపించారు. వారి దరఖాస్తును కలిగియున్న పత్రాలను నాకు చూపించారు మరియు బ్యాంకుకు ప్రకటనను, అందులో పెద్ద మొత్తమును తీసుకొనుటకు వారు వారి ఇంటిని పూచీగా పెట్టారు, ఆ ధనములో నుండే వారు ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యకు కావలసిన యంత్రమును కొనుగోలు చేయుటకు కోరుకున్నారు.

నేను ఆశ్చర్యమునకు గురియై మరియు నా ఆత్మయందు ఇబ్బందికి గురియై వారితో దృఢముగా ఈ విధముగా చెప్పాను, బ్యాంకునుండి లోన్‌గా నాకు ఇవ్వడానికి మీరు తీసుకొనుచున్న ధనమును నేను అంగీకరించను.

నా వైఖరివల్ల ఆ కుటుంబము ఆశ్చర్యమునకు గురియైనది. ఈ లోకములో ఏ విధముగా బ్రతుకాలో తెలియనివారిలో ఒకనిగా ఆ కుటుంబము నన్ను పరిగణించినది. వారు ఇచ్చు దానిని నేను తీసుకొనునట్లు నిరంతరము నన్ను ఒప్పించునట్లు ప్రయత్నము చేశారు. అయితే నేను నా నిర్ణయ విషయములో దృఢముగా ఉండి నిరంతరము ప్రార్థించుచుంటిని.

కొన్ని దినములైన తరువాత, నేను భారతదేశమునకు తిరిగి వచ్చాను. ప్రభువు భారతదేశములోని నా పేద స్నేహితుల హృదయములను ప్రేరేపించాడు మరియు వారు నాకు ప్రస్తుతము ఇచ్చిన కానుకలతో నేను ఒక మంచి ఆఫ్‌సెట్ యంత్రమును కొనుగోలు చేయుటకు సామర్థ్యుడనైతిని.

ప్రభువు దయాళుడని నేను అనుభవించి రుచిచూచాను (కీర్తన 34:8). సామెతలు 28:20వ వచన ప్రకారముగా ప్రభువు కృప నన్ను ఎత్తి పట్టుకొన్నది. నమ్మకమైనవానికి దీవెనలు మెండుగా కలుగును.

ప్రతిధ్వనించు పిలుపు క్రమముగా, అచ్చితముగా ఆదాయమును కలిగియుండకపోయినప్పటికి, ఆయనయందు విశ్వాసముంచడము ద్వారా ప్రభువు మన అక్కఱలన్నిటిని తీర్చును. సమస్త మహిమ మరియు స్తుతి దేవునికి చెల్లునుగాక, ఆమేన్.

*************

6వ పేజి తరువాయి భాగము...

అమజ్యా ఎదోమీయులను ఓడించి తిరిగి వచ్చిన తరువాత అతడు శేయీరువారి దేవతలను తీసికొనివచ్చి తనకు దేవతలుగా నిలిపి వాటికి నమస్కరించి ధూపము వేసెను ( 2 దినవృత్తాంతములు 25:14).

దీనిని గురించి ఆలోచించుము:

దేవుడు అతనికి విజయమును అనుగ్రహించాడు.

- . గర్వము ప్రవేశించినది
- . వివక్షణ కోల్పోయాడు
- . రాజీని అనుసరించాడు.

ఓడిపోయిన ప్రజల దేవతలకు నమస్కరించాడు. ఈ విధముగా మోసము చేయు పాపము ఉండగలదు.

## (B) సరిదిద్దుకొనుటకు తిరస్కరించుట!

ప్రారంభములో, అమజ్యా దిద్దుబాటును అంగీకరించాడు, ప్రస్తుతము, గర్వముతో నిండి దానిని తిరస్కరించాడు.

నీ చేతిలోనుండి తమ జనులను విడిపింప శక్తిలేని దేవతలయొద్ద నీవెందుకు విచారణ చేయుదువని అమజ్యాతో నసెను 2 దినవృత్తాంతములు 25:15.

అమజ్యా అహంకారముతో ఉత్తరమిచ్చాడు: నీవు రాజు యొక్క ఆలోచనకర్తలలో ఒకడవైతివా? (2 దినవృత్తాంతములు 25:16).

అతని వైఖరిలో ఎంతటి మార్పు! దేవుని దిద్దుబాటు గురించి వినుట ఎప్పుడైతే మనము వినుట నిలిపి వేస్తామో, మనము నాశనమువైపునకు పరుగెత్తుచున్నాము.

అన్ని అనుకూలముగా ఉన్నప్పుడు అతడు లోబడ్డాడు, అయితే విధేయత సౌకర్యముగా లేనప్పుడు, అతడు దానిని తిరస్కరించాడు. ఇది మనలను మొదటగా నాశనము చేయు పాపము కాదు. ఇది దేవుని దిద్దుబాటును అంగీకరించుటకు తిరస్కరించుట. ఈ సంవత్సరము కొరకు నా ప్రార్థన ఏమనగా ప్రతి విషయములో ఆయన స్వరము విని ఆయన మార్గములో నమ్మకముగా నడుచుకొనునట్లు దేవుడు మనకు సహాయము చేయునుగాక.

మీరు కుడి తట్టయినను ఎడమ తట్టయినను తిరిగినను - ఇదే త్రోవ దీనిలో నడువుడి అని నీ వెనుకనుండి యొక శబ్దము నీ చెవులకు వినబడును. యెషయా 30:21.

అన్నిటికీ పైగా, మనము పూర్తిగా అప్పగించుకొని ఆ స్వరమునకు విధేయత చూపించడము నేర్చుకోవాలి.

## (C) రాజీ గర్వము, తిరుగుబాటు మరియు గ్రుడ్డితనమునకు నడిపించినది!

రాజీ అనునది ప్రమాదకరమైన గొలుసు ప్రతిచర్యను కలుగజేస్తుంది.

- గర్వము
- విగ్రహారాధన
- ఆలోచనను తిరస్కరించుట
- తనమీదనే ఆధారపడుట
- హెచ్చరికలను లెక్కచేయకపోవడము.
- మూర్ఖపు నిర్ణయములు.

అప్పగించుకోకుండ సమర్పించుకొనుట అనేది ఎప్పటికిని రాజీకి నడిపిస్తుంది.

# 3. ఫలితము!

**మీరు ఏ విషయములో అప్పగించుకొనరో అదే మిమ్ములను నాశనము చేయును!**

**2 దినవృత్తాంతములు 25:17-28.**

## (A). దేవుడు కర్తగా ఉండని యుద్ధము!

అతని సఫలత అతనిని గర్విష్టునిగా చేసినది. అమజ్యా ఇశ్రాయేలు రాజును యుద్ధమునకు సవాలు చేశాడు. అయితే దేవుడు అతనితో లేడు.

దేవుడు లేకుండ ధైర్యముగా ఉండుట అనేది ప్రమాదకరము. సఫలత అనేది దేవునియొక్క అంగీకారము అని అతడు తలంచాడు. ఇశ్రాయేలు రాజు అతనిని ఉపమానముతో హెచ్చరించాడు అయితే అమజ్యా దానిని పట్టించుకొనలేదు. ఒక వ్యక్తి హృదయము దేవునికి సమర్పించబడనప్పుడు, అతడు ప్రతి ఒక్కరికి వినుటను నిలిపివేస్తాడు, చివరికి దేవుడు పంపిన వ్యక్తిని కూడ.

## (B). జ్ఞాన హెచ్చరికలను లెక్కచేయకపోవుట!

చివరకు అమజ్యా యొక్క గర్వమును శత్రువు గుర్తించాడు.

నీ హృదయము నీవు గర్వించి ప్రగల్భము లాడునట్లు చేయుచున్నది. యింటియొద్ద నిలిచియుండుము (2 దినవృత్తాంతములు 25:19).

గర్వము సత్యమును గ్రహించకుండ చేస్తుంది అప్పుడు మనము కనీసజ్ఞానము కూడ లేకుండ ప్రవర్తించి వినుటను నిలిపి వేస్తాము. ప్రభువు ఈ మూర్ఖత్వము నుండి మనలను కాపాడునుగాక.

## (C) అమజ్యా పూర్తిగా పాడైపోవుట!

రాజీ కారణముచేత:

అతని సైన్యము ఓడిపోయినది



యెరూషలేము యొక్క గోడ పడిపోయినది.

- యెరూషలేము యొక్క గోడ పడిపోయినది.
- దేవాలయములోని వస్తువులు తీసుకొనిపోబడ్డాయి
- అతడు బంధించబడ్డాడు.
- అతని జీవితము అవమానము మరియు హత్యతో ముగించబడినది.

సమర్పణ కలిగిన వ్యక్తిగా ప్రారంభము చేశాడు అయితే పూర్తిగా చివరికి పడిపోయిన వ్యక్తిగా ముగింపును కలిగియున్నాడు.

ఎందుకు?

ఎలయనగా అతడు యథార్థముగా ప్రవర్తించెను- అయితే పూర్ణహృదయముతో అనుసరించలేదు.

వారు క్రమక్రమముగా చిన్న రాజీల ద్వారా పడిపోవుదురు.

సమర్పణ..... రాజీ.... ఫలితము

## చివరి పిలుపు సంపూర్ణముగా లోబడుటకు ఏర్పరచుకొనుము!

ప్రియమైన స్నేహితులారా, సంపూర్ణతను డిమాండ్ చేయుటములేదు- అయితే ఆయన హృదయపూర్వక భక్తికొరకు పిలుచుచున్నాడు.

- సమర్పణ మంచిది.
- పాక్షిక విధేయత ప్రమాదకరమైనది.
- రాజీ పెరుగుతుంది
- ఫలితాలు అనుసరిస్తాయి

ప్రేమ మరియు కనికరముతో దేవుడు మనలను పిలుస్తున్నాడు.

ఏది మనలను రక్షించలేదో దానివైపునకు తిరుగుట ఎలా? తిరిగి రమ్ము, పూర్తిగా లోబడుము.

యేసు సిలువమీద తన ప్రాణమును మన కొరకు ఇచ్చాడు కాబట్టి మీరు మరియు నేను పూర్తిగా లోబడిన జీవితాలను జీవించగలము.

తిరిగి రమ్ము. పూర్తిగా లోబడుము

దేవునియొద్దకు తిరిగిరమ్ము- ఆయన చాచిన చేతులతో వేచియున్నాడు. జారిపోయే మార్గములో నడువవద్దు ఆ మార్గమే అమజ్యా తప్పిపోయేటట్లు చేసినది. అందుకొరకే యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చాడు నిన్ను మరియు నన్ను విడిపించుటకు కల్వరి సిలువమీద తన ప్రాణమును అర్పించాడు.

మనలను మనము పరిశీలన చేసుకుందాము!

- మనము కొన్ని విషయములలో సమర్పణ కలిగి ఇతర విషయములలో రాజీపడి జీవించుచున్నామా?
- ఎటువంటి ఉన్నత స్థలములను మనము మన జీవితములలో నుండి తీసివేయలేదు- చెడు, రహస్య అలవాట్లు, మత్తు పదార్థములకు బానిస అగుట?
- మన హృదయములోని ఏ భాగము దేవుని పూర్ణ హృదయముతో అనుసరించలేదు?

ప్రభువు దృష్టికి యథార్థమైనదానిని పూర్ణహృదయముతో చేసి 2026వ సంవత్సరమును ముగించుటకు ప్రయాసపడి ప్రార్థన చేద్దాము.

**********

## గమనిక

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

- సంపాదకుడు

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

### *2. Bank : ICICI Bank*

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

## OUR QR CODE:

ECHO OF HIS CALL

Scan to pay with any UPI app

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ

*****

E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, త్రాసేడులు, సదస్సులు, సామాజిక సేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-      జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"
on 6th FEBRUARY, 2026

If un-delivered please return to:
**ECHO OF HIS CALL (TELUGU)**
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**